- పంజాబ్‌లో శుక్రవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 8 మంది చనిపోయారు. ప్రమాదం చోటుచేసుకుంది. మరో 18 మంది గాయపడ్డారు. భటిండా వెళ్తున్న ఒక ప్రయివేటు బస్సు గమ్యస్థానానికి సమీపంలోని జీవన్ సింగ్వాలా గ్రామంలో బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొని కాల్వలో పడిపోయింది. ఆ సమయంలో బస్సులో 50 మంది వరకు ప్రయాణికులున్నారు.

మన్మోహన్ సింగ్‌కు ప్రపంచ నేతల సంతాపం

న్యూఢిల్లీ : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతిపై ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. రష్యా, అమెరికా, చైనా, కెనడా, ఫ్రాన్స్, రష్యా, మలేషియా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఇరాన్ తదితర దేశాల నుంచి సంతాపాలు వెల్లువెత్తాయి. రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ మన్మోహన్‌ను అత్యుత్తమ రాజనీతిజ్ఞుడిగా ప్రశంసించారు. భారత ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం లోనూ, ప్రపంచ వేదికపై భారత ప్రయోజనాలను ప్రస్తావించడంలోనూ మన్మోహన్ చాలా సాధించారని పుతిన్ పేర్కొన్నారు. 'భారత్-రష్యాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేసి వాటిని ప్రత్యేక, విశేషమైన, వ్యూహాత్మక భాగస్వామం స్థాయికి పెంచడానికి మన్మోహన్ వ్యక్తిగత సహకారం అందించారు' అని తెలిపారు. 'ఈ అద్భుతమైన వ్యక్తితో వివిధ సందర్భాల్లో అనేక సార్లు మాట్లాడాను' అని పుతిన్ గుర్తు చేసుకున్నారు.

మన్మోహన్ సింగ్ మృతి పట్ల చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. భారత్-చైనా సంబంధాలకు సింగ్ సానుకూల సహకారం అందించారని పేర్కొంది. మన్మోహన్ సింగ్‌ను భారత ప్రజలు విస్తృతంగా గౌరవించే 'అత్యుత్తమ నాయకులు' అని భారత్‌లో చైనా రాయబారి జు ఫీహోంగ్ అభివర్ణించారు.

అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం కృషి చేసిన 'గొప్ప ఛాంపియన్లలో మన్మోహన్ సింగ్ ఒకరు' అని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ పేర్కొన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మార్చివేసిన పౌర అణు సహకార ఒప్పందానికి పునాది వేసిన ఘనత మన్మోహన్‌దేనని తెలిపారు. భారత దేశ అభివృద్ధిని ప్రోత్సహించిన ఆర్థిక సంస్కరణల విషయంలో మన్మోహన్ ఎప్పటికీ గుర్తుంచుకోబడతారని తెలిపారు. అలాగే, భారత్ ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తన సంతాప సందేశంలో తెలిపారు. మన్మోహన్‌ను ఫ్రాన్స్‌కు నిజమైన స్నేహితుడిగా కితాబిచ్చారు. భారత్‌లో జర్మనీ రాయబారి ఫిలిప్ అకెర్‌మాన్ తన సంతాప సందేశంలో 'ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నూతన శిఖరాలకు చేర్చడంలో మన్మోహన్ సింగ్‌ది కీలక పాత్ర' అని పేర్కొన్నారు.

జపాన్ ప్రధాని ఇషిబా షిగేరు తన సంతాప సందేశంలో 'ప్రస్తుత జపాన్-భారత్ సంబంధాల అభివృద్ధికి పునాదిని నిర్మించడంలో సింగ్ కృషి అద్భుతమైనది' అని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా కూడా మన్మోహన్ సింగ్ మృతిపై సంతాప సందేశం పంపింది. ఆర్థిక సంస్కరణల్లో ఆయన చేసిన కృషిని ప్రశంసించింది. మన్మోహన్ సింగ్ సంస్కరణలు భారతదేశాన్ని మార్చాయని, సంకెళ్లు లేని ఆర్థిక వ్యవస్థను తయారు చేసిందని ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్ సంతాపం తెలిపారు.

భారత సరిహద్దు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటన్, మాల్దీవులు, శ్రీలంక, నేపాల్ నాయకులు కూడా మన్మోహన్ సింగ్ మృతిపై సంతాప సందేశం విడుదల చేశారు.

పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఎం ఇషాక్ దార్ తన సందేశంలో మన్మోహన్ సింగ్‌ను విశిష్ట ఆర్థికవేత్త, రాజకీయ నాయుకుడిగా అభివర్ణించారు. వివేకం, సున్నిత ప్రవర్తనకు మన్మోహన్ గుర్తిండిపోతారని తెలిపారు.

బ్రిక్స్ వంటి సంకీర్ణాలకు మన్మోహన్ సింగ్ అందించిన సహకారాన్ని శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిసనాయకే తన సందేశంలో గుర్తు చేసుకున్నారు. "శ్రీలంక ప్రజల తరపున, నా తరపున భారత్‌కు, మన్మోహన్ సింగ్ కుటుంబానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అసంఖ్యాక అభిమానులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన దార్శనికత కలిగిన నాయకుడు. ఆయన ప్రభావం దేశ సరిహద్దులను అధిగమించింది. 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా, విద్యా హక్కు చట్టం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ఆయన విధానాలు ఈక్విటీ, కలుపుకుపోవడం పట్ల ఆయన దృఢమైన నిబద్ధతను ప్రతిబింబించాయి" అని అన్నారు.

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంలో చీఫ్ అడ్వైజర్ ముహమ్మద్ యూనస్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. మన్మోహన్ సింగ్ గొప్ప వినయం కలిగిన వ్యక్తిగా, దూరదృష్టి గల నాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, దేశ ప్రజల సంక్షేమానికి భరోసా ఇవ్వడంలో అచంచలమైన నిబద్ధతకు పేరుగాంచిన వ్యక్తిగా అభివర్ణించారు. మన్మోహన్ మృతిపై ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం సంతాపం తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్ తన సంతాప సందేశంలో భారత్ తన అత్యంత ప్రసిద్ధ కుమారుల్లో ఒకరిని కోల్పోయిందని తెలిపారు.

సిపిఎం బీహార్ రాష్ట్ర కార్యదర్శిగా లలన్ చౌదరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం బీహార్ రాష్ట్ర కార్యదర్శి లలన్ చౌదరి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభలో 50 మందితో రాష్ట్ర కమిటీని, కార్యదర్శిగా లలన్ ఎన్నికయ్యారు. వామపక్ష, లౌకిక శక్తుల ఐక్యతను బలోపేతం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రేస్ లైన్, గాయత్రినగర్, ఘంటసాలవారి వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520008

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(అపెండిక్స్ IV SARFAESI చట్టం నందలి రూల్-8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54/2002) ప్రకారం **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, జగ్గయ్యపేట బ్రాంచ్, ఎన్.టి.ఆర్. జిల్లా** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి టర్మ్‌లోన్ అకౌంట్ నెం. 96007459362 క్రింద **రూ.1,99,183/-(ఒకలక్షాతొంభైతొమ్మిదివేలనూటఎనభైమూడురూపాయలు)** మరియు తేది. **10-10-2024** నుండి వడ్డీ కలుపుకుని మొత్తమును చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీమతి. యడ్లపల్లి రాధిక, భర్త: వై. గోపి చంద్, డి.నెం.6-57/2, సీతారామపురం, జగ్గయ్యపేట-521175, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్** మరియు **హామీదారు: శ్రీ. యడ్లపల్లి గోపి చంద్, తండ్రి: వై. మల్లిఖార్జునరావు, డి.నెం.6-57/2, సీతారామపురం, జగ్గయ్యపేట-521175, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్** వారిని కోరుతూ **తేది.11-10-2024** న **డిమాండ్ నోటీసును** జారీచేయడమైనది.

సదరు ఋణగ్రహీతలు డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 చట్టంలోని సెక్షన్ 13, సబ్-సెక్షన్(4) కు అనుబంధమైన రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **24-12-2024**న **స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సర్ఫేసీ చట్టం సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు. ముఖ్యంగా ఋణగ్రహీత/ హామీదారులు మరియు ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా బకాయి **రూ.1,99,183/- (ఒక లక్షా తొంభై తొమ్మిది వేల నూట ఎనభై మూడు రూపాయలు)** మరియు తేది. **10-10-2024** నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు మొదలగునవి **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, జగ్గయ్యపేట బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత జమలు ఉన్నట్లయితే అవి సర్దుబాటు చేయబడును.

స్థిరాస్తి వివరములు:
గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు ఎన్ఆర్ఓ, ప్రత్తిపాడు మండలం, చౌడవరం గ్రామం, ఆర్‌విఆర్ & జెసి కాలేజి, సమీప డి.నెం.1-41-808, ఆర్.ఎస్. నెం.156-బి లోని **423.5 చ.గ.ల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు:** పెనమత్స సత్యనారాయణ రాజు యొక్క స్థలం, **దక్షిణం:** మన్నవ వెంకటేశ్వరరావు యొక్క స్థలం, **పడమర:** యడ్లపల్లి ప్రమీల యొక్క స్థలం, **ఉత్తరం:** బండెడ్డి రామారావు స్థలం మరియు బజారు. **రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1204/2019, తేది: 26/04/2019.**

తేది: 24-12-2024,
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి,
కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCE ADVISING
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్-362266
బ్రాంచ్ చిరునామా: ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, కానూరు బాపయ్య కన్‌స్ట్రక్షన్స్ అండ్ లీజింగ్ బిల్డింగ్ (కెబిసిఎవిఎల్), డి.నెం. 40-1-52సి, ఆచార్య రంగా నగర్, కెఎఫ్‌సి పక్కన, ఎంజి రోడ్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ-520010"

"అనుబంధం-4-ఏ"
(రూల్ 8(6) నియమం చూడండి)
స్థిరాస్తి అమ్మకం కోసం అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదవగల 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డు క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డు క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి 20.09.2024న భౌతికంగా స్వాధీనంలోకి తీసుకున్నారు, రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేర్లు అనగా మెసర్స్ కెవన్ ఎంటర్‌ప్రైజెస్, శ్రీ. కళకోటి బోయుజు, శ్రీమతి మంచు సమాధానం, శ్రీమత కళకోటి స్వరూప రాణి, శ్రీమతి సారాగ్రేస్ కళకోటి, శ్రీ.మంచాల శ్రీను నుండి సెక్యూర్డు క్రెడిటార్‌కు బకాయిలు 19.11.2024 నాటికి రూ.74,72,020.41/- (రూపాయలు డెబ్బైనాలుగు లక్షల డెబ్బైరెండువేల ఇరవై & నలభైఒక పైసలు మాత్రమే) రియలైజేషన్ తేది వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలను రికవరీ కొరకు "ఎక్కడ ఎలాఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన **29 జనవరి, 2025**న విక్రయించబడును.
రిజర్వు ధర మరియు ధరావత్తు వివరాలు దిగువ ఇవ్వబడినవి:

స్థిరాస్తి యొక్క వివరణ	రిజర్వు ధర	ధరావత్తు (రూ.10%)
మంగళగిరి, మంగళగిరి సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.209/బి3, 209/1సి, డోర్ నెం.5-589, అసెస్‌మెంట్ నెం.1023015073 కలిగిన అందులో నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్‌తోసహా సైట్ యొక్క 96.8చ.గ.లు లేదా 81.312చ.మీ.ల విస్తీర్ణంలోని ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులుగా: తూర్పు: పాసేజ్; దక్షిణం: గద్దం ప్రసాద్ ఆస్తి; పడమర: రావూరి దేవదాసు ఆస్తి, ఉత్తరం: పెరిపోగు అంకమ్మ, రఘు, దాసు, యాకోబ్‌ల మిగిలిన ఆస్తి".	Rs. 53,22,540/-	Rs. 5,32,254 /-

అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనలు, దయచేసి సెక్యూర్డు క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://mortgagefinance. adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx లో ఇచ్చిన లింక్‌ను పరిశీలించండి, వెబ్‌సైట్: https://BestAuctionDeal.com లో కూడా లభించును.

తేది: 27-12-2024,
ప్రదేశం: విజయవాడ
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు
అధీకృత అధికారి
(9686701466)
రుణ ఖాతా నెంబర్లు : ABFLVJWLAP0000070813, ABFLVJWLAP0000095873 & ABFLVJWLAP000000535653.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దర్గామిట్ట బ్రాంచ్-2
కెవిఆర్ పెట్రోల్ బంక్ దగ్గర, ట్రంక్ రోడ్డు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003
ఈ-మెయిల్: ubin0801364@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద **తేది: 09.12.2024**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దర్గామిట్ట బ్రాంచ్-2 కొరకు
దిగువ వారికి
ఋణగ్రహీత/తనఖాదారు: 1.మెస్సర్స్ శ్రీ శివ సాయి ఏజన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొ: **శ్రీ దండమూడి హేమంత్ కుమార్, రిజిష్టర్డ్ చిరునామా:** నెం.17/8, రాయాజీ వీధి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524001. **యూనిట్ చిరునామా:** నెం.జి-12, ఎస్‌ఎఎస్ కాంప్లెక్స్, వహాబ్‌పేట, ఆచారి వీధి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **2.శ్రీ దండమూడి హేమంత్ కుమార్, తండ్రి: దండమూడి చంద్రశేఖర్ రావు,** ఫ్లాట్ 2బి, డి.నెం.24-2-1860, దేగ ఎన్‌క్లేవ్, 3వ క్రాస్ రోడ్డు, మాగుంట లేఅవుట్, దర్గామిట్ట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **హామీదారులు: 1.శ్రీమతి దండమూడి రాజశ్రీ, భర్త: దండమూడి హేమంత్ కుమార్,** ఫ్లాట్ 2బి, డి.నెం.24-2-1860, దేగ ఎన్‌క్లేవ్, 3వ క్రాస్ రోడ్డు, మాగుంట లేఅవుట్, దర్గామిట్ట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **2.శ్రీ దేవినేని కోటేశ్వరరావు, తండ్రి: పురుషోత్తం,** డి.నెం.23/1505, అభిరామ్ హోటల్ దగ్గర, వహాబ్‌పేట, కృష్ణ చైతన్య కాలేజీ రోడ్డు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **3.శ్రీ కావూరు సుబ్బారావు, తండ్రి: రంగారావు,** డి.నెం.23/1505, 1వ ఫ్లోర్, హోటల్ అభారామ్ వెనుకవైపు, వహాబ్‌పేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003
డియర్ సర్ / మేడమ్
విషయము: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దర్గామిట్ట బ్రాంచ్-2, సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసు తేది: 05.04.2022**లో అందులోని నిర్దేశిత గడువులోగా బకాయి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరారు. నిర్దేశిత కాల వ్యవధిలోగా సదరు నోటీసు ను పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6/8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **06.01.2023 మరియు 07.01.2023 తేదీన అధీకృత అధికారి స్వాధీనం** చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా బ్యాంకునకు బకాయి ఉన్న మొత్తం మీరు చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుట తప్పనిసరి అయినది. ఈ వేలం నిర్వహించబడుతున్న ఆస్తి రిజర్వు ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలతోపాటు ఇ-వేలం తేది మరియు సమయం మీకు విడిగా తెలియచేయబడును.

అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదికి ముందుగా బ్యాంకునకు అయిన వ్యయాలు మరియు ఛార్జీలు, ఖర్చులు తదుపరి వడ్డీతో పాటు బ్యాంకునకు ఉన్న బకాయి మొత్తం మీరు చెల్లిస్తే ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య చేపట్టడం జరుగదు. మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

స్థిరాస్తి వివరములు
ఆస్తి-1: కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ఎంబీడీఓ ఆఫీస్ వెనుకవైపు, వెటర్నరీ హాస్పిటల్ మరియు బరూక్ మందిర్ దగ్గర, గన్నవరం గ్రామం మరియు పంచాయితీ, శ్రీనగర్ కాలనీ, వార్డు నెం.2, డి.నెం.2-118, 2-199 వద్ద గల 614 చ॥గ॥ల భూ విస్తీర్ణంలో గల ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ మరియు భూమి అందు యావదాస్తి **శ్రీ దండమూడి హేమంత్ కుమార్, తండ్రి: చంద్రశేఖర్ రావు** గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** జాస్తి కనకదుర్గా దేవి గారికి చెందిన సొంత గోడ, **దక్షిణం:** మండల ప్రజా పరిషత్‌కు చెందిన భూమి, **పడమర:** పంచాయితీ రోడ్, **ఉత్తరం:** బివిఎన్‌కె ఆచార్యులు గారికి చెందిన స్థలం
ఆస్తి-2: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, వేదాయపాలెం, ఆటోనగర్ ఫేజ్ 2, ప్లాట్ నెం.ఎ-53, సర్వే నెం.23/1 భాగం వద్ద 200 చ॥గ॥ల ఖాళీ భూమి అందు యావదాస్తి మెస్సర్స్ **శ్రీ శివ సాయి ఇండస్ట్రీస్, ప్రొ: శ్రీ దండమూడి హేమంత్ కుమార్** గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.ఎ-38, **దక్షిణం:** ప్లాట్ నెం.52, **పడమర:** 40అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.ఎ-54.
ఆస్తి-3: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, మాగుంట లేఅవుట్, ప్లాట్ నెం.286, 287 మరియు 288, సర్వే నెం.610 వద్ద నున్న 1200 చ॥గ॥లలోని అవిభాజ్యపు వాటా 60 చ॥గ॥లలో 1557.13 చ॥అ॥లతో (కామన్ ఏరియాతో కలుపుకుని) డిఆర్ రెసిడెన్సీ, మూడవ అంతస్తు, ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.403 **శ్రీ దండమూడి హేమంత్ కుమార్ మరియు శ్రీమతి దండమూడి రాజశ్రీ** గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.292, 293 మరియు 294, **దక్షిణం:** ప్లాట్ నెం.285, **పడమర:** 40అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** మనస్వీ కుటీర్ కు చెందిన ప్లాట్ నెం.289. **అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌నకు హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

తేది : 09.12.2024 సం/-**చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
స్థలం : నెల్లూరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దర్గామిట్ట బ్రాంచి-2**

మోడీ, మన్మోహన్ హయాంలో రెండు జెఎన్‌యులు

న్యూఢిల్లీ: ఢిల్లీలోని జవహర్‌లాల్ యూనివర్సిటీ (జెఎన్‌యు)లో నిరసనల పట్ల మన్మోహన్ సింగ్ ఎంతో సంయమనంతో, దయతో వ్యవహరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అలాంటి సంయమనం, దయ మచ్చుకు కూడా కానరావు. 2005లో ప్రధాని హోదాలో మన్మోహన్ సింగ్ జెఎన్‌యూని సందర్శించినప్పుడు విద్యార్థులు నల్లజెండాలు చేబూని నిరసన తెలిపారు. దీనిపై ఆగ్రహించిన యూనివర్సిటీ యాజమాన్యం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు నోటీసులు జారీ చేసింది. కొందరిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ మరుసటి రోజు సింగ్ జోక్యం చేసుకుని, విద్యార్థులతో వ్యవహరించే విషయంలో సున్నితంగా ఉండాలని అప్పటి వైస్ ఛాన్సలర్ బిబి భట్టాచార్యకు సూచించారు. 2015లో జరిగిన ఒక ఇంటర్వ్యూలో భట్టాచార్య ఈ సంఘటన గురించి స్వయంగా మాట్లాడారు. "దయచేసి సానుభూతితో ఉండండి సార్ అని మన్మోహన్ సింగ్ నాతో అన్నారు. నేను కనీసం వారిని హెచ్చరించాలని చెప్పాను. కానీ ఈ రోజు సమస్య ఏమిటంటే విద్యార్థులతో కమ్యూనికేషన్ లైన్లు విచ్ఛిన్నమయ్యాయి, "అని మాజీ వైస్ ఛాన్సలర్ చెప్పారు.

మోడీ హయాంలో అణచివేత

విద్యార్థుల నిరసనలు కొత్త విషయం కాదు. విశ్వవిద్యాలయం ప్రారంభం నుండి ఇది ఒక సంప్రదాయం. అయితే, మోడీ ప్రభుత్వం వచ్చాక జెఎన్‌యులో విద్యార్థుల నిరసనలపై ఉక్కుపాదం మోపింది. దేశద్రోహ నేరం కింద కేసులు పెట్టి జైలుకు పంపడం, క్యాంపస్‌లో పోలీసుల నిఘా, విద్వేష మూకల దాడులు పెరిగిపోయాయి. విద్యా సంవత్సరానికి విశ్వవిద్యాలయ పాలకవర్గమే పెద్ద అడ్డంకిగా మారింది.

మన్మోహన్‌సింగ్‌కు పలువురు నివాళి

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమిత్ షా, నిర్మలా సీతారామన్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం మన్మోహన్ సింగ్ సతీమణి గురుశరణ్ కౌర్, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తరపున జస్టిస్ సూర్యకాంత్ నివాళులర్పించారు.

మాజీ ప్రధానికి నివాళులర్పించిన ఇతర ప్రముఖుల్లో ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు (ఆంధ్రప్రదేశ్), రేవంత్ రెడ్డి (తెలంగాణ), ఎంకె స్టాలిన్ (తమిళనాడు), సుఖ్వీందర్ సింగ్ (హిమాచల్‌ప్రదేశ్), అతిషి (ఢిల్లీ), ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కెసి వేణుగోపాల్, జైరాం రమేష్, పవన్ ఖేరా, డిఎంకె నేత టిఆర్ బాలు, తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ తదితరులు ఉన్నారు.. అనంతరం అక్కడి నుంచి అక్బర్ రోడ్ 24లోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి మన్మోహన్ భౌతిక కాయాన్ని తరలించారు. ఇక్కడ సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్, ఇతర నాయకులు మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు.

కేంద్ర కేబినెట్ సంతాపం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కేంద్ర కేంద్ర మంత్రివర్గం సంతాపం తెలిపింది. ఆయన మృతిపట్ల మంత్రివర్గం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం సంతాప తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశంలో మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. జనవరి 1 వరకు ఏడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించారు. ఈ ఏడు రోజులపాటు దేశవ్యాప్తంగా, విదేశాల్లోని ఇండియన్ మిషన్స్, రాయబార కార్యాలయాల్లో జాతీయజెండాను సగం వరకు అవతనను చేయనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని క్యేబినేట్‌లో నిర్ణయించారు. అంత్యక్రియల ర